వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం

బొడ్రాయికి అభిషేకం చేస్తున్న గువ్వల దంపతులు

అచ్చంపేట టౌన్, మే 6: పట్టణంలోని వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాన్ని నిర్వహించారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దంపతులు అభిషేకంచేసి ప్రత్యేక పూజలు చేశారు. అధేవిధంగా పట్టణంలో పోచమ్మ ఆలయాన్ని పునఃనిర్మాణం చేపట్టి పోచమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన తరుణంలో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో నాయకులు, జెడ్పీటీసీ రాంబాబునాయక్, శంకర్ మాదిగ, కుత్బుద్దీన్, రహమతుల్లా, ఖాజా, అంజి, చందూ, సోషల్ మీడియా ఇన్‌చార్జి బాలరాజు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థికి అభినందన

ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని అభినందిస్తున్న ఎమ్మెల్యే

అచ్చంపేట రూరల్, మే 6: ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి మూడో ర్యాంక్ సాధించిన విద్యార్థిని భవ్యను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మంగళవారం అభినందించారు. మండలంలోని ఘణపూర్‌కు చెందిన కొమ్మెర ఈశ్వరమ్మ, వెంకటయ్య కూతురు కొమ్మెర భవ్య ఇటీవల వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో (ఎంపీసీ) 470మార్కులకుగాను 466 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో మాట్లాడి విద్యలో విద్యార్థిని రాణించేందుకు ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

అవగాహన కల్పిస్తున్న ఎస్సై శంషొద్దీన్

- ఎస్సై శంషొద్దీన్

చారకొండ, మే 6 : సైబర్ నేరాలపై అప్రమత్తత ఎంతో అవసరమని, వాటిపట్ల జాగ్రత్తలు పాటించాలని ఎస్సై శంషొద్దీన్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో సైబర్‌నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో మోసాలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయని చెప్పారు. అపరిచిత వ్యక్తులు ఫోన్‌చేసి వ్యక్తిగత వివరాలు అడిగితే తొందరపడి చెప్పొద్దన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలతో నేరాలను అదుపులో ఉంటాయన్నారు. ప్రతిఒక్కరికీ సైబర్ నేరాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ నరేశ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ నర్సిం హరెడ్డి, ఏఎస్సై అంజయ్య, హెచ్‌సీ తిరుమల్‌రావు, శేఖర్, ప్రశాంత్, నాయకులు వెంకటయ్యగౌడ్, జరుపటి కొండల్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేలను బట్టి ఎరువులు వేసుకోవాలి

మాట్లాడుతున్న శాస్త్రవేత్త అర్చన

బిజినేపల్లి, మే 6 : రైతులు నేలను బట్టి తగిన మోతాదులో ఎరువులను వాడినట్లయితే పంటల్లో దిగుబడిన సాధించుచున్నని శాస్త్రవేత్త అర్చన అన్నారు. మంగళవారం మండలంలోని మంగనూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు అధిక మొత్తంలో ఎరువులు వాడకం వల్ల తమ ఉత్పత్తుల్లోనూ నాణ్యతలోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీంతో పంట దిగుబడి తక్కువగా వస్తుందన్నారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగానే పంటలను సాగు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విలాకర్, ఏవో నీతి, సత్యనారాయణరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

It is here by informed to General public, My Client Smt. Vasanthapu Jasmitha S/o.Vasanthapu Jangaiah, aged: 27 years, Occu; House wife R/o H.No. 2-16, Kotra village, Veldanda Mandal, Nagarkurnool Dist, Telangana State is the owner and possessor of Open Plot No. 56 an admeasuring 192 Sq.Yards in Sy.No 743/A, 743 ,Situated at, Kalwakurthy Town/Municipality Limits of Kalwakurthy Mandal, Nagarkurnool Dist, Telangana State. But on 15-04-2025 while She coming from her Kotra village to Kalwakurthy Town in a Auto She was lost her above Open Plot No. 56 Original Registered Sale Deed vide Document No.3583/2018 and even after my through search and efforts it was not traced out as such if anybody have seen or found the above mentioned Open Plot No. 56 Original Registered Sale Deed vide Document No.3583/2018 the same may informed or handover to the below address, the informer will get appropriate reward.

J. SHANKARAIAH Advocate / Notary
Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist. TS
Cell Nos. 9394825107, 9110311077

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LONG TERM COACHING

★ BiPC-NEET & MPC-IIT Long Term Coaching Start on June, 1st , SRI CHAITANYA JR. COLLEGE, Hyd. Contact. K. ASHOK REDDY, A.O., Cell:9441884705

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఉపాధ్యాయ సంఘాలపై సీఎం వైఖరి ఆక్షేపణీయం

- సంక్షేమ బాధ్యత ప్రభుత్వానిదే
- యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్య

మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్య

నాగర్‌కర్నూల్ రూరల్, మే 6 : ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి ఉపాధ్యాయుల సంక్షేమ బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదేనని సమస్యలను పరిష్కరించాలని కోరితే ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలపై ముఖ్యమంత్రి నిందారోపణలు చేయడం ఆక్షేపణీయమని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్య విచారం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా అధ్యక్షుడు కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఉపాధ్యాయుల సర్వీస్‌రూల్స్, వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులు ఎవరు సంక్షేమ పథకాలు ఆపి జీతాలు పెంచమని అడగలేదని కేవలం ఉపాధ్యాయ ఉద్యోగులకు బకాయి పడ్డ డీఏలు ప్రకటించాలని, న్యాయబద్ధంగా దాచుకున్న జీపీఎఫ్ సొమ్ము అవసరానికి ఇయ్యమని రిటైర్డు ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ మాత్రమే అడుగుతున్నారన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం 14నెలలుగా ఎదురు చూస్తున్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో క్లియర్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట మార్చి ప్రజల్లో ఉద్యోగులను పలచన చేయడం విచారకరమని, ముఖ్యమంత్రి హోదాలో ఉండి చర్చలు సంప్రదింపుల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి తప్ప కుటుంబం అంటూనే ఉద్యోగులను బజారున పడేడయం సరికాదన్నారు. ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే వెంటనే క్యాబినేట్ సబ్ కమిటీ లేదా ముఖ్యమంత్రి జేఏసీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.శ్రీధర్ శర్మ, రాష్ట్రకుటుంబ సంక్షేమనిధి బోర్డు డైరెక్టర్ చిన్నయ్య, ఆడిట్ సభ్యుడు కే.శంకర్, లలితాబాయ్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, కోశాధికారి బాలరాజు, కార్యదర్శులు చంద్రశేఖర్, మహేశ్‌బాబు, లక్ష్మణ్, శంకర్, రాష్ట్రకౌన్సిలర్లు కుర్మయ్య, రబ్బాని పాషా, బాబురావు, సీనియర్ నాయకులు నారాయణ, మహ్మద్, వివిధ మండల నాయకులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ

వాహనాలను తనిఖీ చేస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్, మే 6 : జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న కొల్లాపూర్ చౌరస్తాలో మంగళవారం అదనపు ఎస్పీ రామేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. స్పెషల్‌డ్రైవ్ చేపట్టిన పోలీసులు పలు వాహనాలను తనిఖీచేస్తూ పరిశీలించారు. పబ్లిక్ సేఫ్టీలో భాగంగా చౌరస్తా మీదుగా వెళ్లే వాహనాలను పూర్తిస్థాయిలో తనిఖీలు చేపడుతున్నట్లు అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా వాహన చోదకులు మద్యం తాగి వాహనాలను నడపరాదని, వాహనం ఇంటి నుంచి బయటకు తెచ్చే ముందు అన్ని పేపర్లు, వెంట పెట్టుకొని రావాలని, డైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం నేరమన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరిగినా వారి తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతారని, వారిపై కేసు నమోదవుతాయని హెచ్చరించారు.

రాజీవ్ యువవికాస దరఖాసుదారులకు ఇంటర్వ్యూలు

తిమ్మాజిపేట, మే 6 : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు పరిధిలోని పోతిరెడ్డిపల్లి, బావాజీపల్లి, కోడుపర్తి, వెంకాయపల్లి గ్రామాలకు చెందిన 163 మంది దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించాల్సి ఉండగా, 120 హాజరైనట్లు, మిగతా 43 మంది గైర్హాజరైనట్లు ఎంపీడీవో లక్ష్మీదేవి తెలిపారు.

ఊర్కొండలో 8,9న..

ఊర్కొండ, మే 6 : యువవికాస్ దరఖాస్తుదారులకు ఈనెల 8,9న లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ఎంపీడీవో కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 16 గ్రామ పంచాయితీలకు, రెండుతండాలకు 8తేదీన మాదారం యూకో బ్యాంక్ ఆధ్వర్యంలో ఉదయం 10.30లకు రైతువేదిక దగ్గర నిర్వహిస్తామన్నారు. మాధారం, గుడిగానపల్లి, రేవల్లి, తిమ్మన్నపల్లి, రాచాలపల్లి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. మే 9న ఊర్కొండపేట ఎంపీడీవో కార్యాలయానికి 10:30లకు చేరుకోవాలని తెలిపారు.

లింగాలలో 8న..

లింగాల, మే 6: ఈ నెల 8న నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 8న గ్రామీణా వికాస్ బ్యాంక్ తుమ్మెన్‌పేట, 9న పంజాబ్ నేషనల్ బ్యాంక్ పెద్దకార్పాముల, 12నుంచి 14తేదీల్లో ఎస్‌బీఐ లింగాల, అచ్చంపేటలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

అర్హులకే లబ్ధిదారుల ఎంపిక

చారకొండ, మే 6 : దరఖాస్తున్న అభ్యర్థుల్లో అర్హులకు ఎంపిక చేస్తామని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. మంగళవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఎస్సీ 104, ఎస్టీ 438, బీసీ 842, మైనార్టీలు 61, ఈబీసీలు 32 మంది అభ్యర్థులు మొత్తం 1483 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. రైతువేదికలో నేటి నుంచి 12 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కల్వకుర్తిలో...

కల్వకుర్తి రూరల్, మే 6 : ఎంపీడీవో కార్యాలయంలో కల్వకుర్తి ఎంపీడీవో వెంకట్రాములు ఆధ్వర్యంలో ఊర్కొండ మండలం మాదారం యూకో బ్యాంకు అధికారులు యువశక్తి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో హరిశ్చంద్రప్రసాద్, ఏపీఎం సైదులు పాల్గొన్నారు.

తరుగులేకుండా కొనుగోలు చేయాలి

దేవునితిర్మలాపూర్‌లో రైతులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

పెద్దకొత్తపల్లి, మే 6 : వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తున్నారని ధాన్యం తూకం సమయంలో తరుగు ఎక్కువగా తీస్తున్నారని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రాలవద్ద సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో చాలా గోల్‌మాల్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

నిబంధనల మేరకే తూకం వేయాలి

కోడేరు, మే 6 : నిబంధనలు ప్రకారమే తూకం వేయాలని డీఆర్‌డీఏ పీడీ ఓబులేశు అన్నారు. మండలంలోని జనుంపల్లి శివారులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీ బస్తా 550 గ్రాములు మాత్రమే ఉంటుందని, క్వింటాకు కిలో 600గ్రాములు మాత్రమే తూకం వేయాలన్నారు. ఎవరైనా అదనంగా తూకంవేస్తే సమాచారం అందించాలని సూచించారు. తేమ శాతం 14 ఉండేలా చూసుకోవాలన్నారు. ఆయనవెంట ఏపీఎం పార్వతి పాల్గొన్నారు.

అదనపుతూకం చేయొద్దు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బస్తా తూకం తప్పా అదనంగా కాంటాలు చేయొద్దని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మండలంలోని జనుంపల్లి శివారులో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం వారు సందర్శించారు.

రైతుల పొట్టకొడుతున్నారు

పెద్దకొత్తపల్లి, మే 6 : ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తరుగు పేరుతో రైతుల పొట్ట కొడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి దశరథం అన్నారు. మంగళవారం మండలంలోని దేవునితిర్మలాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. బస్తాకు 250గ్రాముల నుంచి రెండు కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఆరోపించారు. కేంద్రాల్లో జరుగుతున్న దోపిడీతో రైతులు భారీగా నష్టపోతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాలస్వామి, ఈశ్వర్, రైతులు రమేశ్, మల్లేశ్, శ్రీను, బాలస్వామి, వెంకటయ్య, భాగ్యమ్మ, చంద్రమ్మ, లక్ష్మీ ఉన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ఎంహెచ్‌వో శృతికి సమ్మె నోటీస్ అందజేస్తున్న ఆశలు

వంగూరు, మే 6 : ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు శివరాములు కోరారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెకు సంబంధించిన నోటీసును మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సీఐటీయూ జిల్లా నేత శివరాములు ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు మండల వైద్యాధికారి శృతి, సీహెచ్‌వో సుధాకర్‌లకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా శివరాములు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలు గులేబర్ కోడ్లను అమల్లోకి తీసుకొచ్చి కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఆశ మండల అధ్యక్షురాలు సూర్యకళతో పాటు సుమతమ్మ, వెంకటమ్మ, మాధవి, మహేశ్వరీ, నిర్మల, అలివేలు, ధనమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఈవోకు నివాళి

కొల్లాపూర్ రూరల్, మే 6 : ఎంఈవోగా విధులు నిర్వహించిన బాకర్‌అలీ అకాలమృతి చెందడంతో మంగళవారం పీఆర్‌టీయూ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ.. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, బషీర్, గోవింద్‌గౌడ్, లోకేశ్, రహిమాన్ పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్ ప్రారంభం

అచ్చంపేటటౌన్, మే 6: విద్యార్థులకు వేసవి సెలవులలో సమ్మర్ క్యాంప్‌లు ప్రారంభిస్తున్నట్లు ఎంఈవో జీవన్‌కుమార్ కాంప్లెక్స్ హెచ్ఎం గోపాల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సమ్మర్‌క్యాంప్‌లు 6 నుంచి 9వతరగతి వరకు నేటినుంచి ప్రారంభిస్తున్నామన్నారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లిష్, ఆర్ట్స్, బేసిక్‌మ్యాథ్స్‌స్కిల్స్, డాన్స్ తదితర అంశాల్లో నిపుణులు మెలకువలు నేర్పిస్తారన్నారు. పట్టణంలోని 2 పాఠశాలల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సాయినగర్‌లో, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేటినుంచి 15రోజుల పాటు నిర్వహించన్నుట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తి రూరల్, మే 6 : కడ్తాల మండలం బాలాజీనగర్ తండాలో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన సక్రూనాయక్ కుటుంబసభ్యులను బీఆర్ఎస్‌నాయకులు పరామర్శించారు. సక్రూనాయక్ మృతి సమాచారం బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ రూ.5వేల ఆర్థికసాయాన్ని బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబసభ్యులకు అందించి వారికుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

కాల్వలో పడి మహిళ మృతి

కల్వకుర్తి రూరల్, మే 6 : పంజుగుల గ్రామం సమీపంలోని కేఎల్ఐలో కాల్వలో పడి మార్చాల గ్రామానికి చెందిన ప్రభావతి(30) మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన ప్రభావతి సోమవారంరాత్రి కేఎల్ఐ కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మంగళవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతురాలికి భర్త విష్ణు, ఇద్దరు సంతానం ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నిప్పంటించిన ఘటనలో రైతుపై కేసునమోదు

తిమ్మాజిపేట, మే 6 : మండలంలోని చేగుంట గ్రామంలో ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధి వేధిస్తున్నాడంటూ ట్రాక్టర్‌కు నిప్పంటించిన ఘటనలో సదరు రైతుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఎల్ఎన్‌సీ ఫైనాన్స్ ఏరియా మేనేజర్ చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్‌కు నిప్పంటించిన సంఘటనలో రైతుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి మృతి

కల్వకుర్తి రూరల్, మే 6 : మండలంలోని ముకురాలలో మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి(30) ఉరేసుకొని మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముకురాల గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి స్థానికంగా ఉండేవాడని మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. శ్రీనివాస్‌రెడ్డి కుటుంబసభ్యులు రాత్రి ఇంటికి వచ్చే సరికి అప్పటికే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. శ్రీనివాస్‌రెడ్డి మృతికి వివరాలు తెలియరాలేదు. మృతుడికి భార్య ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఒకరోజు జైలుశిక్ష..

కల్వకుర్తి రూరల్, మే 6 : డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తికి కల్వకుర్తి సివిల్ మున్సిఫ్‌కోర్టు న్యాయమూర్తి కావ్య ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.వంద జరిమానాను మంగళవారం విధించారు. ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తి పట్టణంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పట్టణానికి చెందిన యాదయ్య మద్యం తాగి పట్టుబడ్డాడు.అతడికి న్యాయమూర్తి వంద, ఒక రోజు జైలు శిక్ష విధించారు. వాహనాలను మద్యంతాగి నడపొద్దని ఎస్సై సూచించారు.

బొల్లంపల్లిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ కార్తిక్‌కుమార్

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

వెల్దండ, మే 6 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తాసీల్దార్ కార్తిక్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బొల్లంపల్లి క్లస్టర్ పరిధిలో ఆరబెట్టిన ధాన్యం వద్దకు వెళ్లి పరిశీలించారు. రైతులందరికి ధృవపత్రాలు ఇవ్వాలని ఏఈవోకు సూచించారు. పంట కోసే సమయంలో వరి కోత మిషన్ ఆర్ పీఎం 18 నుంచి 24 వరకు ఉంచాలని, తేమశాతం 17శాతం వచ్చేవరకు ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు నేరుగా అమ్మడంవల్ల రూ.500 బోనస్ వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈవో డాక్యా, మాజీ సర్పంచ్ తిర్మల్‌రావు, వెంకటయ్య రైతులు తదితరులు ఉన్నారు.

కరాటే శిక్షణ ప్రారంభం

కొత్రలో కరాటే శిక్షణ తీసుకుంటున్న చిన్నారులు

వెల్దండ, మే 6 : మండలంలోని కొత్ర గ్రామంలో కరాటే మాస్టర్ నీరటికుమార్ ఆధ్వర్యంలో కరాటే ఉచిత శిక్షణ ప్రారంభించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గ్రామంలో దాదాపు 20 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. తాను నేర్చుకున్న యుద్ధవిద్య పందిమందికి పంచాలనే ఉద్దేశంతో శిక్షణ ఇస్తున్నట్లు నీరటికుమార్ తెలిపారు.

తాసీల్దార్‌గా భరత్‌కుమార్

భరత్‌కుమార్

కొల్లాపూర్ రూరల్, మే 6 : కొల్లాపూర్ తాసీల్దార్‌గా భరత్‌కుమార్ నియామకమయ్యారు. ఆర్డీవో కార్యాలయంలో డివిజినల్ పరిపాలన అధికారిగా పనిచేస్తున్న భరత్‌కుమార్ ఇన్‌ఛార్జి తాసీల్దార్‌గా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు సీనియర్ అసిస్టెంట్ గోవిందరెడ్డి, ఆర్ఐజానయ్య తాసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటర్‌వరకు కేజీబీవీల అప్‌గ్రేడ్

నాగర్‌కర్నూల్, మే 6 : జిల్లాలో మరో 9 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. జిల్లాలో గతేడాది వరకు 11 కేజీబీవీ ఇంటర్ తరగతులు కొనసాగగా, ఈ విద్యా సంవత్సరం నుంచి 9 కేజీబీవీలను అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ తరగతులను రానున్న విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభించనున్నారు. జిల్లాలోని 20 కేజీబీవీల్లో 5,740 మంది బాలికలు చదువుతున్నారు. పదర కేజీబీవీలో ఇంటర్ అకౌంటింగ్ విద్యాతరగతులను నిర్వహిస్తున్నారు. నూతన కేజీబీవీలో అర్టిఫిషియల్ ఇంటెలీజెన్స్ తరగతులను సైతం నిర్వహించనున్నారు. నల్లమల ప్రాంతంలోని బాలికలు అకౌంటింగ్ విద్యలో కొనసాగుతే చార్టెడ్ అకౌంట్, బ్యాంకింగ్ రంగంలో రాణించేందుకు మరిన్ని అవకాశాలు మెరుగవుతున్నాయి.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం చేస్తున్న నాయకులు

లింగాల, మే 6: మండల కేంద్రానికి చెందిన గాలేటి ప్రభాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ట్రాక్టర్, జేసీబీ యూనియన్ యజమానులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ రూ. 45,500 ఆర్థిక సాయాన్ని మృతుడి భార్యకు అందజేశారు. కార్యక్రమంలో ముక్తార్, బుడ్డయ్య, శ్రీను, అరుణ్, బాలస్వామి, దేవయ్య, నాగరాజు, హన్మంతాయక్ పాల్గొన్నారు.

వీడియోగ్రాఫర్‌పై దాడి అమానుషం

నాగర్‌కర్నూల్ రూరల్, మే 6 : రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఓ ఫంక్షన్ హాల్‌లో ఫొటోగ్రాఫర్స్ రాజు, మధు, శ్రీకాంత్‌పై జరిగిన దాడిని జిల్లా ఫొటో